తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

01 జూన్2024

సంపుటి : 01

సంచిక : 364

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# నేడే చివరిదశ లోక సభ ఎన్నికలు

- ఏడు రాష్ట్రాల్లో 57 స్థానాలకు పోలింగ్
- వారణాసి నుంచి ప్రధాని మోడీ పోటీ
- హిమచల్ నుంచి నటి కంగనా రనౌత్

తరంగాలు-న్యూఢిల్లీ, లోక్‌సభ తుదిదశ ఎన్నికలు ఇవాళ జరుగనున్నాయి. దాదాపు 904 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారిలో ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఉన్నారు. వారణాసి నుంచి ఆయన మూడోసారి పోటీ చేస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ సహా ఏడు రాష్ట్రాల్లో 57 స్థానాలకు ఈ ఏడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. -మిగతా 2 లో




## నేటి సాయంత్రం 6.30 తరవాతే ఎగ్జిట్ పోల్స్

- కీలక ఆదేశాలు జారీ చేసిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా శనివారం వెలువడబోయే ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ తరుణంలో శుక్రవారం సాయంత్రం కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. నేటితో లోక్‌సభ ఎన్నికల చివరిదశ పోలింగ్ ముగియనుంది. -మిగతా 2 లో



## అట్టహాసంగా దశాబ్ది వేడుకల ఏర్పాట్లు

- ట్యాంక్‌బండ్, పరేడ్ గ్రౌండ్స్‌లో ముమ్మరంగా పనులు
- నేటి సాయంత్రమే ట్యాంక్‌బండ్‌పై ఫుడ్ కోర్టులు
- అధికారులతో కసలి ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ట్యాంక్‌బండ్‌తో పాటు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. జూన్2వ తేదీన రాష్ట్ర దశాబ్ది వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం, సాయంత్రం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పోలీసులు రిహార్సల్స్ కూడా చేశారు. ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు, ఆహ్వానితులకు ప్రత్యేక లాంజ్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర -మిగతా 2 లో



## ఈ ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమికే ఓటు

- విశ్వాసం ఉంటే ఇంట్లోనే ధ్యానం చేయొచ్చు
- బహిరంగంగా ధ్యానంతో ప్రజాధనం వృధా
- ఈ ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమికే ఓటు
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భరోసా

తరంగాలు-న్యూఢిల్లీ,

: కన్యాకుమారిలోని ధ్యానమందిరంలో జూన్ 1వ తేదీ వరకూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్యానంలో కూర్చోనుండటంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం విమర్శలు గుప్పించారు. రాజకీయాలను మతంతో ముడిపెట్టడం సరికాదన్నారు. భగవంతుడి మీద అంతగా విశ్వాసం ఉంటే ఆ ధ్యానం ఏదో ఇంట్లోనే కూర్చుని చేసుకోవచ్చని -మిగతా 2 లో




## నిరుద్యోగ యువతకు ఆర్టీసీ ఆఫర్

ఐటిఐల్లో శిక్షణ..ఆ తరవాత ఉద్యోగాలు

హైదరాబాద్,

పెద్దగా చదువు లేకపోవడంతో నిరుద్యోగంతో నానా అవస్థలు పడుతున్న వారి కోసం తాజాగా తెలంగాణ ఆర్టీసీ ఓ గుడ్ న్యూస్ తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఓ కీలక ప్రకటనను చేశారు. హైదరాబాద్, వరంగల్ నగరాలలో ఆర్టీసీ సంస్థ ఐటిఐ కాలేజీలలో యువతకు వివిధ -మిగతా 2 లో



## ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

- కెసిఆర్ అవినీతి, అక్రమాలపై చర్యలు
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో బిజెపి డిమాండ్

తరంగాలు-హైదరాబాద్,

ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరా పార్క్ వద్ద బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చుతోందని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర -మిగతా 2 లో



## నేటితో ముగియనున్న కేజ్రీవాల్ బెయిల్

- మళ్లీ జైలుకు వెళుతున్నా వీడియో విడుదల చేసిన కేజ్రీవాల్

తరంగాలు-న్యూఢిల్లీ,

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఓ వీడియో రిలీజ్‌చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్ మీద బయటకు వచ్చిన ఆయన.. జూన్ రెండో తేదీన సరెండర్ -మిగతా 2 లో

## వేలాదిమంది బలిదానాలకు కాంగ్రెస్సే కారణం

సోనియా ముమ్మాటికీ బలిదేవత అన్న కెటిఆర్



తరంగాలు-హైదరాబాద్,

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. తెలంగాణలో వేలాది మంది అమరులు అయ్యింది ఎవరి వల్ల? అమరులస్తూపం నిర్మించాల్సి వచ్చింది ఎవరివల్ల? 1952 లోనే ఉమ్మడి రాష్ట్రం వద్దని, హైదరాబాద్ స్టేట్ ప్రత్యేక రాష్ట్రంగానే ఉండాలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై సిటీ కాలేజీ వద్ద కాల్పులు జరిపి ఆరుగురిని -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# అట్టహాసంగా దశాబ్ది వేడుకల ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

ఆవిర్భావ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని సీఎస్ శాంతి కుమారి అన్నారు. శుక్రవారం సీఎస్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..జూన్ 1వ తేదీ సాయంత్రం నుంచే ట్యాంక్ బండ్ పై స్టాళ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. జూన్2న రాత్రి 11 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని చెప్పారు. 2వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు ట్యాంక్ బండ్ పై వెలుగులు విరజిమ్మే క్రాకర్స్, పటాకులు కాల్చుతారని, కార్నివాల్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఈ క్రమంలో పరేడ్ గ్రౌండ్ మొత్తం డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌లతో ముమ్మర తనిఖీలు చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, కలెక్టర్ అనుదీప్, పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. ఆవిర్భావ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. జూన్2న ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని సీఎస్ చెప్పారు. ట్యాంక్‌బండ్‌పై 5వేల మందితో ఎ÷-లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నామని ప్రజలంతా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని సీఎస్ కోరారు. శనివారం సాయంత్రం 5 గంట నుంచి ప్రజలను ట్యాంక్ బండ్‌కు అనుమతిస్తారని తెలిపారు. వేడుకలకు భారీగా ఏర్పాట్లు చేశామని, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఫైర్‌వర్క్స్, కార్నివాల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొత్తగా నియామక పత్రాలు తీసుకున్న వారితో ఓ కార్యక్రమానికి ప్లాన్ చేసినట్లు సీఎస్ శాంతి కుమారి తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

(మొదటి తరువాయి)

అధ్యక్షుడు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, వెంటనే సీబీఐకు అప్పగించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అసలైన నిందితులను పట్టుకునే ప్రయత్నం చేయడం లేదని, దీనంతటికీ కీలక సూత్రధారి మాజీ సీఎం కేసీఆరే అని విచారణలో తేలిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో అనేక సంచలనాత్మక విషయాలు బయటపడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. అయినా కేసు వ్యవహారం పట్టనట్లు రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తోందన్నారు. తప్పు చేస్తే జైలుకు పంపిస్తామని చెప్పిన సీఎం రేవంత్... ఇన్ని సంచలనాత్మక విషయాలు బయటకు వస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం స్కామ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీక్‌పై చర్యలు ఏవన్నారు. పోలీసు అధికారులు, కేసీఆర్ ప్రమేయంతో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నిందితుడు వాంగ్మూలంలో చెప్పారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మాఫియా నడిపించారని



మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాల ఫోన్లు, చివరికి జడ్జిల ఫోన్లూ ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ బాధితుడిగా ఉన్న రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలన్నారు. అధిష్ఠానం ఒత్తిడికి లొంగిపోయారా? అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అక్రమ సంపాదనను తరలించి పోలీస్ వ్యవస్థను కేసీఆర్ దుర్వినియోగం చేశారన్నారు. కేసీఆర్, హరీశ్ రావు డైరెక్షన్‌లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు పోలీస్ అధికారులు చెప్పారన్నారు. ఇంత స్పష్టంగా తెలుస్తున్నా ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందని ఎంపీ లక్ష్మణ్ జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేల కొనుగోలు ఫేక్ సినిమా డ్రామా అని తానే ముందే చెప్పానన్నారు. 'లిక్కర్ కేసులో కవితను గట్టెక్కించేందుకు ఎమ్మెల్యేల కేసు బయటకు తీసుకొచ్చారు. దారుణమైన స్థితికి కేసీఆర్ దిగజారిపోయారు. రేవంత్‌పై ఢిల్లీ పెద్దల ఒత్తిడి ఉంది. లేదంటే వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్ర దారులపై చర్యలు తీసుకోవాలి. కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నేతలంతా డిమాండ్ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కీలక వ్యక్తులపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకు అప్పగించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మాఫియా నడిపించారని మండిపడ్డారు. వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్ర దారులపై చర్యలు తీసుకోవాలి. కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలి' అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# ఈ ఎన్నికల్లో ప్రజలు ఇండియా కూటమికే ఓటు

(మొదటి తరువాయి)

వ్యాఖ్యానించారు. దీనికి ఇంతగా ప్రచారం చేసుకోవాలా అని మండిపడ్డారు. రాజకీయాలు, మతం రెండింటినీ ఒకే గాట కట్టరాదు. వేర్వేరుగానే వాటిని ఉంచాలి. ఒక మతానికి చెందిన వ్యక్తి మీతో ఉండొచ్చు, మరొకరు మీకు దూరంగా ఉండొచ్చు. మతపరమైన భావోద్వేగాలను ఎన్నికలతో ముడిపెట్టరాదన్నారు. మోదీ కన్యాకుమారి వెళ్లి డ్రామా ఆడబోతున్నారు. ఇందుకోసం భారీగా పోలీసు అధికారులను విధుల్లో ఉంచాల్సి వస్తుంది. తద్వారా ఎంతో ప్రజాధనం వృథా అవుతుంది. మీరు చేసే 'షో' వల్ల దేశానికి కీడు జరుగుతుంది. మీకు భగవంతుడి మీద విశ్వాసం ఉంటే ఆ పనేదే ఉంట్లోనే చేసుకోవచ్చని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఏమి చెప్పినప్పటికీ దేశ ప్రజలు మాత్రం ఆయన నాయకత్వాన్ని అంగీకరించరాదనే నిర్ణయానికి వచ్చినట్టు ఖర్గే తెలిపారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఈ ఎన్నికల్లో ప్రధానాంశాలుగా ఉన్నాయన్నారు.



రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వంటి అంశాలు ప్రజల మనసుల్లో ఉన్నాయి. ఆంధ్రాలో బీజేపీ కొన్ని సీట్లు గెలుచుకోవచ్చు, కానీ తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్ ఉంది. యూపీలో కూడా కూటమి కారణంగా మాకు మరిన్ని సీట్లు వస్తాయని ఆయన చెప్పారు. తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. రిజర్వేషన్లకు చరమగీతం పాడాలని బీజేపీ అనుకుంటున్నట్టు ప్రజలు గ్రహించారని ఖర్గే చెప్పారు. వారి ఉద్దేశం మంచిదైతే 30 లక్షల కేంద్ర ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసేవారని, వాటిలో సగం ఉద్యోగాలు పేదలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు వచ్చేవని అన్నారు. 1982లో 'గాంధీ' సినిమా వచ్చేంత వరకూ ప్రపంచానికి గాంధీజీ గురించి తెలియదంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే మండిపడ్డారు. గుజరాత్‌కు చెందిన వ్యక్తికే గాంధీజీ గురించి తెలియదంటే ఏమి చెప్పాలి? జాతిపిత గాంధీజీ గురించి మీరు ఎందుకు ప్రమోట్ చేయలేదు అని ప్రశ్నించారు. మీరు గుజరాతీ కూడా. మీకు గౌరవం ఇస్తున్నాం. మీరు మాత్రం గాడ్సే ఐడియాలజీతో వెళ్లాలనుకుంటున్నారు అని ఖర్గే నిశిత విమర్శ చేశారు.

## వేలాదిమంది బలిదానాలకు కాంగ్రెస్సే కారణం

(మొదటి తరువాయి)

బలిగొన్నది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 మంది తెలంగాణ బిడ్డల్ని కాల్చి చంపింది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం' అని పేర్కొన్నారు. 1971 పార్లమెంట్ ఎన్నికల్లో 11 సీట్లలో తెలంగాణ ప్రజాసమితి పార్టీని గెలిపిస్తే ఆ పార్టీని మాయం చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజాస్వామికంగా, తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తే, తెలంగాణను తుంగలో తొక్కింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. 2004లో మాట ఇచ్చి, పదేళ్లు తాత్సారం చేసి వందలాది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానం చేసుకునే దుస్థితికి కారణం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పినట్టు, వేలాది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు.

## ఎమ్మెల్యే కున్నామునేనిని కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



తరంగాలు/ జఫర్గడ్
మండల కేంద్రంలోని సాగరం క్రాస్ రోడ్ దగ్గర మా ఇల్లు ప్రజాదరణ ఆశ్రమంలో సీపీఐ శిక్షణ తరగతులకు విచ్చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కున్నామునేని సాంబశివ రావు ను జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు . వారితో పాటు జిల్లా నాయకులు సంకు యాకూబ్ రెడ్డి, మండల నాయకులు కన్న సోమశేఖర్,తదితరులు ఉన్నారు.

## నేడే చివరిదశ లోక్‌సభ ఎన్నికలు

(మొదటి తరువాయి)

ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు.పంజాబ్ లోని మొత్తం 13 స్థానాలకు, హిమాచల్ ప్రదేశ్ లో నాలుగు స్థానాలకు, ఉత్తర్ ప్రదేశ్ లోని 13 నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్ లోని తొమ్మిది స్థానాలకు, బీహార్ లోని ఎనిమిది స్థానాలకు, ఒడిశాలోని ఆరు స్థానాలకు, ఝార్ఖండ్ లోని మూడు సీట్లకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈసారి పోటీలో ఉన్న ప్రముఖులలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ, లాలూ ప్రసాద్ కూతురు మిసా భారతి, నటి కంగనా రనౌత్ ఉన్నారు. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగనున్నది. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం టెలివిజన్ ఛానల్స్, వార్తా సంస్థలు జూన్ 1న సాయంత్రం 6.30 తర్వాత ఎగ్జిట్ పోల్ డేటాను ప్రదర్శించుకోవచ్చు. దీంతో ఇప్పటికే డేటాతో సిద్దంగా ఉన్న పలు సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్‌ను ప్రదర్శించేందుకు సిద్దంగా ఉన్నాయి.

## నేటి సాయంత్రం 6.30 తరవాతే ఎగ్జిట్ పోల్స్

(మొదటి తరువాయి)

దీంతో సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడాల్సి ఉంది. అయితే.. నిర్ణీత సమయం కంటే ముందు ఫలితాలను ఇవ్వకూడదని ఈసీ తాజాగా ఆదేశాలు విడుదల చేసింది. జూన్ 1వ తేదీ శనివారం సాయంత్రం 6:30 తరువాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలని తెలిపింది. ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం నిబంధనలు పాటించాల్సిందేనని తాజా ఆదేశాల్లో ఈసీ పేర్కొంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒడిషా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు,అలాగే దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లోని 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. అయితే వీటన్నింటికి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను ఈసీ బ్యాన్ చేసింది. పూర్తి స్థాయిలో అంతటా పోలింగ్ ముగిసిన తర్వాతే వెల్లడించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్లకు మార్చి 28వ తేదీ జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఈసీ స్పష్టంగా పేర్కొంది.

## నిరుద్యోగ యువతకు ఆర్టీసీ ఆఫర్

(మొదటి తరువాయి)

ట్రేడ్లలో శిక్షణ ఇస్తూ వారికి ఉపాధి అవకాశాలను చూపుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మెకానిక్ డీజిల్, వెల్డర్, మోటార్ మెకానిక్ వెహికల్, పెయింటర్ లాంటి వివిధ ట్రేడులలో ప్రవేశం కల్పించబోతున్నారు. ఈ కాలేజీలో ప్రవేశం కోసం జూన్ 10 చివరి తేదీ కానుంది. అంతలోపు దరఖాస్తు చేసుకున్న వారికి తెలంగాణ ఆర్టీసీ ఐటిఐ కాలేజ్లలో శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది. ఈ ట్రేడ్స్ లో చేరేందుకు అర్హత ఉన్నవారికి ప్రవేశం కల్పిస్తోంది టీజీఎస్‌ఆర్టీసీ. ఇక శిక్షణ కొరకు వెబ్ సైట్ ను ఉపయోగించి అప్లికేషన్ పెట్టాలి. ఈ కోర్సులలో మోటార్ మెకానిక్ వెహికల్ రెండు సంవత్సరాల వ్యవధి, మెకానిక్ డీజిల్ ఏడాది శిక్షణను కలిగి ఉంటుంది. ఈ రెండు ట్రేడ్స్ చదవాలన్నవారు కచ్చితంగా పదవ తరగతి పాసై ఉండాలి. అలాగే పెయింటింగ్ శిక్షణకు రెండు సంవత్సరాలు, వెల్డింగ్ అయితే ఏడాదికాలం శిక్షణను కలిగి ఉంటుంది. వీటికి కేవలం ఎనిమిదో తరగతి పాస్ అయితే చాలు. ఇందులో కేవలం కొన్ని పరిమిత సీట్లు మాత్రమే ఉంటాయి కాబట్టి అర్హులైన వారు వీటికి దరఖాస్తు తొందరగా చేసుకుంటే మేలు. వీరు శిక్షణ పూర్తి కాగానే ఆర్టీసీలోనే ఉద్యోగాలు పొందుతున్నారు.

## నేటితో ముగియనున్న కేజ్రీవాల్ బెయిల్



(మొదటి తరువాయి)

కానున్నట్లు చెప్పారు. మళ్లీ తీహార్ జైలుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌తో లింకున్న మనీ ల్యాండరింగ్ కేసులో కేజ్రీని ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీ తరపున ప్రచారం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సుప్రీంలో పిటీషన్ పెట్టుకున్నారు. ఆయనకు 21 రోజుల తాత్కాలిక బెయిల్‌ను సుప్రీం జారీ చేసింది. ఆ బెయిల్ గడువు జూన్ ఒకటో తేదీతో ముగియనున్నది.
బెయిల్‌ను పొడిగించాలని పెట్టుకున్న అభ్యర్థనను సుప్రీంకోర్టు రిజిస్ట్రీ స్వీకరించలేదు. దీంతో దారులు మూసుకుపోయాయి. దేశాన్ని నియంతృత్వం నుంచి రక్షించేందుకు మళ్లీ జైలుకు వెళ్లనున్నట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. మళ్లీ జైలుకు వెళ్తే తనను ఎన్ని రోజులు బంధిస్తారో తెలియదన్నారు. జైలులో ఉన్నప్పుడు తనను ఎన్నో విధాలుగా వేధించినట్లు ఆరోపించారు. తనకు మెడిసిన్ ఇవ్వడం ఆపేశారన్నారు. జైలుకు వెళ్లేముందు తన బరువు 70 కేజీలు అని, ఇప్పుడు 64 కేజీలకు చేరుకున్నట్లు వెల్లడించాడు. జైలు నుంచి రిలీజైన తర్వాత కూడా ఇంకా బరువు పెరగలేదన్నాడు. తమ సర్కారు అమలు చేస్తున్న అన్ని స్కీమ్‌లు యధాతథంగా ఉంటాయని, మళ్లీ వచ్చిన తర్వాత ప్రతి మహిళకు వెయ్యి ఇస్తానన్నారు.

# స్వేరోస్ నాయకుల్లారా ఖబర్ధార్!

-ఒళ్ళు,నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి...
-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం...
-పేదలకు,నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ...
-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
స్వేరోస్ నాయకుల్లారా ఖబర్ధార్! ఒళ్ళు,నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ హెచ్చరించారు.శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుని విమర్శించే స్థాయి స్వేరోస్ నాయకులకు లేదన్నారు.స్వేరోస్ పేరుతో రాజకీయాలు చేయడం కాకుండా బహుజన నినాదంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనులను మోసం చేసి,బహుజనుల ఆత్మ గౌరవాన్ని దొరల దగ్గర తాకట్టు పెట్టారని ఆరోపించారు.కేఆర్ నాగరాజు ఎంతోమంది పేద,మధ్య తరగతి కుటుంబాల పిల్లల చదువుల కొరకు ఎంతో కృషి చేస్తూ,కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ఉద్యోగాలు పొందేలా నిరుద్యోగులకు అండగా వుంటున్నారని తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,బెజ్జం పాపారావు, ఐత యాకాంతం,సిలువేరు శ్రీధర్ యాదవ్,ఐత సుధాకర్,మహ్మద్ సోహెల్,కొండేటి సుధాకర్, రామగిరి వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్ తుమ్మ బాల భౌతిక దేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి..



**తరంగాలు/హైదారాబాద్:**
ధర్మసాగర్ మండలం కరుణాపురం లోని దివ్య జ్యోతి నిలయంలో భారతీయ పీఠాధిపతి,హైదరాబాద్ ఆర్చ్‌బిషప్,ఆంధ్రప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ ఛైర్మన్ ది మోస్ట్ రెవరెండ్ ఫాదర్ తుమ్మ బాల అనారోగ్యం తో మృతి చెందారు .శుక్రవారం విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సికింద్రాబాద్ సెంట్ మేరీ చర్చి కి వెళ్లి మోస్ట్ రెవరెండ్ ఫాదర్ తుమ్మ బాల మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను,మరీ ముఖ్యంగా వరంగల్ కు వారు చేసిన సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకుని వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడుని ప్రార్థించారు.

## టీజేయు తుర్కపల్లి మండల అధ్యక్షునిగా షేక్ బురాన్



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ తుర్కపల్లి(ఎం)మండల అధ్యక్షులుగా షేక్ బురాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జె ఎం ఫంక్షన్ హాల్ లొ జరిగిన మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా పాల్గోని వారికి నియామక పత్రాన్ని అందజెశారు. అనంతరం నూతన మండల కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వారిలో ఉపాధ్యక్షులుగా జీవికపల్లి మహేష్,ప్రధాన కార్యదర్శిగా పుట్ట ఆంజనేయులు , సహాయ కార్యదర్శిగా తునికి శ్రీనివాస్, కోశాధికారిగా అంబటి పృధ్వీరాజ్ , కార్య వర్గ సభ్యులుగా పిడుగు బాబు, వంగాల ఉదయ్ కుమార్ తదితరులు ఎన్నుకున్నారు.

## ఎమ్మెల్యే నాగరాజుపై చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలి...

-ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు జన్ను గణేష్...

**తరంగాలు ప్రతినిధి/వరంగల్**



వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానని,వారు చేసినటువంటి వ్యాఖ్యలను తక్షణమే వెనుకకు తీసుకోవాలని కిల వరంగల్ మండల అధ్యక్షులు జన్ను గణేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం (ఆర్టిఏ) అంబేద్కర్ జంక్షన్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, స్వేరో కార్యకర్తలు నాగరాజు మీద చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో 43 వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ ,వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ కొమురెల్లి యాదవ్ , జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కలకోట్ల రవీందర్, 43 డివిజన్ అధ్యక్షులు చింత ప్రకాష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు శుభకర్, చంద్రమౌళి , బాబాసేట్ , శివ కుమార్ ,యాడల సమ్మయ్య , వినాయక కాలనీ అధ్యక్షులు ప్రసాద్ ,కె ఆర్ యువజన అధ్యక్షులు మన్నె హరీష్ , సాంబారి రమేష్ , సేతు విక్రమ్ , ఎండి వసీం , ముఖ్య నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి భౌతిక దేహానికి నివాళులర్పించిన...

-ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న గౌడ్...



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
వర్ధన్నపేట ఇల్లంద గ్రామానికి చెందిన సమ్మెట విజయలక్ష్మి గురువారం రాత్రి మృతి చెందింది.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు సమ్మెట లక్ష్మీనారాయణ విజయలక్ష్మి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జర్నలిస్టులను గుర్తించాలి

-తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ ప్రభుత్వాన్ని కోరారు శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని ఎస్వీ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమే అని పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు, కవులు, కళాకారులు, రచయితలు, మహిళా సంఘాలు,ఇలా ఎన్నో సబ్బండ వర్గాలు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిందని అన్నారు. దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర ఉందని తెలిపారు.రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాలు వారు ప్రత్యక్ష పరోక్ష ఉద్యమాల్లో పాల్గొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులైన జర్నలిస్టులని విషయాన్ని గత ప్రభుత్వం మర్చిపోయిందని, మరోసారి గుర్తు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మర్చిపోవద్దని తెలిపారు.ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం సత్యనారాయణ, మండల కార్యదర్శి శివ, బలరాం రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య తదితరులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వికలాంగుడికి వీల్ చైర్ అందజేత

- పేద కుటుంబానికి జనయేత్రీ ఫౌండేషన్ చేయూత



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**
ఆయనది ఒక నిరుపేద కుటుంబం అతని భార్య ఐదు సంవత్సరాల క్రితం మృతి చెందింది. ఆయనకు ఒక కుమార్తె ఉన్నది. ఆ కుమార్తె కూడా భర్త చనిపోవడంతో అమ్మాయిలతో అతని వద్దనే ఉంటుంది. ఈయనకు గత ఆరు సంవత్సరాల రోడ్డు ప్రమాదంలోఒక కాలును తీసేశారు. ఆయన ఏ పని చేయకుండా నడవలేని పరిస్థితి. ఇది గమనించిన ఆ గ్రామ వ్యక్తి గంటె కంపు రమణయ్య జనయేత్రీ ఫౌండేషన్ ఆశ్రయించి సమాచారం అందించాడు. సమాచారం మేరకు జనయేత్రీ ఫౌండేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు గాదె నరసింహ, సలహాదారులు జజాల కృష్ణ, స్పందించి శుక్రవారం ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ మున్నీర్ అహ్మద్ షరీఫ్ చేతుల మీదుగా తిప్పర్తి మండలం మాచన పల్లి గ్రామంలో బాధితుడు కొండేటి జానయ్య ఇంటికి వెళ్లి వీల్ చైర్ను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనం కోసమే జనయత్రి జనంలోనే జనయత్రి పేరుతో ముందుకు సాగుతున్నామని అన్నారు. సమాజానికి మనం సేవ చేయాలి కానీ సమాజం మనకు సేవ చేయదని పేర్కొన్నారు. నిరాశ్రయులకు ఫౌండేషన్ ద్వారా మరింత సహకారం అందిస్తామని తెలిపారు. వారం లోపల మాచనపల్లి గ్రామంలో ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబాలకు ఉచిత మందులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జాజాల జ్యోతి,కోట సైదులు,రవి,వెంకటేష్,మల్లేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడికి మోకుదెబ్బ రమేష్ గౌడ్ పరామర్శ



**తరంగాలు ప్రతినిధి/దుగ్గొండి**
దుగ్గొండి మండలం చలపర్తి గ్రామానికి చెందిన కోల యుగంధర్ గౌడ్ అనే గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మోకూదేబ్బ నాయకులతో కలిసి రాజు గౌడ్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ యుగంధర్ గౌడ్ కు ఎక్సయిస్ శాఖ , బీసీ. కార్పొరేషన్ నుండి ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చుల కొరకు దరఖాస్తు చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నల్గొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, ద్వి చక్ర వాహనాలు ఇస్తామని వాగ్దానం చేసి ఎన్నికలయ్యాక దాని ఊసే ఎత్తలేదన్నారు.ఆరు నెలలుగా గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా, హాస్పిటల్ ఖర్చులు చెల్లించడం లేదన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విదంగా జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు వెంటనే పెట్టాలనిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అమలు చేయాలని పేర్కొన్నారు.ఇప్పటికైన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించాలని, కార్పొరేషన్ కు 500 కోట్లు నిధులు కేటాయించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, నర్సంపేట మండలం ఉపాధ్యక్షులు గోడిశాల అశోక్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు అనగోని తిరుపతి గౌడ్, కార్యదర్శి కోల శ్రీనివాస్ గౌడ్, రడం రవీందర్ గౌడ్, దూలం తిరుపతి గౌడ్, కోల మహేందర్ గౌడ్, గోడిశాల రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి

**- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా**




**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి శుక్రవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని, పదవీవిరమణ చేస్తున్న ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, ఎస్. ఐ మునిరూల్లా, ఏ. ఎస్. ఐలు సమ్మలాల్, శ్యామ్ సుందర్, సమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ యాకుబ్ రెడ్డిలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని, నేటి తరం పోలీసులకు వీరు స్ఫూర్తిగా నిలుస్తారని. ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని, పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్య పరిరక్షణకై నిరంతరం వ్యాయామం, యోగ సాధన చేయాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో ట్రైనీ ఐ. పి ఎస్ శుభం నాగ్,అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసీపీ అనంతరయ్య, ఆర్.ఐలు శ్రీధర్, స్పర్జన్‌రాజ్, చంద్రశేకర్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌కుమార్‌తో పాటు పదవీవిరమణ పోందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# ఖమ్మం నగరంలో ప్రైవేట్ చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీల బెదిరింపులు

-ఖమ్మం నగరంలో వెహికల్స్,చిట్స్ ఫైనాన్స్ వారి ఆగడాలను అరికట్టాలి


-సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం ఎసిపికి వినతి పత్రం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం నగరంలో ప్రైవేట్ చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీలు, వెహికిల్ ఫైనాన్స్ కంపెనీల వారు, వారు యిచ్చిన అప్పులను రికవరీ చేసుకొనుటకు రికవరీ బాయ్స్‌తో లోన్లు తీసుకున్న వారిపై దౌర్జాన్యాలు, బెదిరింపులకు పాల్పడుతున్నారన్నీ సీపీఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో నగర ఎ.సి.పి రమణమూర్తి ని పార్టీ ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. నగరంలో ఫైనాన్స్ కంపెనీలు, వారి ప్రతినిధులు చేస్తున్న దౌర్జన్యం ఆగడాల విషయాల పైన చర్చించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రైవేట్ ఫైనాన్స్, చిట్ ఫండ్స్ వారు, వెహికిల్ ఫైనాన్స్ వారు తామిచ్చిన అప్పులను లీగల్‌గా వసూలు చేసుకుంటే ఎవరికీ ఇబ్బంది వుండదు. కానీ అలా కాకుండా బెదిరింపుల ద్వారా వసూలు చేయాలని ఫైనాన్స్ కంపెనీలు రికవరీ బాయ్స్‌ను వారి ఇళ్ళ మీదకు పంపి గలాటా చేస్తున్నారని ఆరోపించారు. దీని వల్ల మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న కొన్ని సంఘటనలు కూడా తమ దృష్టికి వచ్చాయన్నారు. అదేవిధంగా ఈ మధ్య కాలంలో రాజస్థాన్‌కు చెందిన ఒక కార్మికుడు ప్రైవేట్ వెహికిల్ ఫైనాన్స్ వద్ద వెహికిల్ కోసం ఫైనాన్స్ తీసుకుని కట్టలేకపోతే రికవరీ కోసం అతని వెంటపడి తరుముతూ పోతున్న సందర్భంలో అతను కాల్వలో పడి మరణించాడని గుర్తు చేశారు. ఇలాంటి ఆగడాలు ప్రైవేట్ చిట్స్, ఫైనాన్స్, వెహికిల్ ఫైనాన్స్ వారి ద్వారా జరగకుండా చూడాలని వారన్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలు ఇలానే కొనసాగితే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, యర్రా శ్రీనివాసరావు, ఎం.ఏ. జబ్బార్, ఎస్. నవీన్ రెడ్డి, నాయకులు మీరా సాహెబ్, మండల కార్యదర్శులు భూక్య శ్రీనివాస్, బోడపట్ల సుదర్శన్, బత్తిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

జిల్లాలో రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వ్యవసాయ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వ్యవసాయ శాఖ అధికారులు, పిఏసీఎస్ సిఇఓ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విత్తన అమ్మకాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పిఏసీఎస్ లకు కేటాయించిన విత్తనాలు విత్తన విక్రయ కేంద్రాల ద్వారా వెంట వెంటనే అమ్మకాలు చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు కూపన్లు జారీ చేశాక విక్రయ ప్రక్రియ ఆపకూడదని, రైతులకు ఇబ్బందులు కల్గించవద్దని అన్నారు. సరఫరా చేసిన విత్తనాల అమ్మకం చేస్తే, తిరిగి ప్రభుత్వం నుండి విత్తనాల సరఫరా జరుగుతుందని అన్నారు. విత్తన విక్రయ కేంద్రాల్లో స్టాఫ్ పెంచాలని, అమ్మకం ఆలస్యం చేస్తే, క్యూ లైన్లు పెరిగి సమస్యలు వస్తాయని అన్నారు. కేంద్రాల వద్ద చల్లని త్రాగునీరు, నీడకు షామియాన, కుర్చీలు తదితర మౌళిక సదుపాయాలు కల్పన చేయాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు విత్తన విక్రయ కేంద్రాల వద్ద ఉండాలన్నారు. పచ్చిరొట్టె, పత్తి విత్తనాలకు జిల్లాలో ఎలాంటి కొరత లేదన్నారు. అన్ని రకాల విత్తనాలు సమాన దిగుబడులు ఇస్తాయని, వాతావరణం, నిర్వహణపై దిగుబడి ఆధారపడి ఉంటుందని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. విత్తనాలు సరసమైన ధరలకు, సకాలంలో అందించాలన్నారు. తనిఖీలు చేపడుతూ, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గ్రామాల్లో లైసెన్స్ లేని, గుర్తుతెలియని వ్యక్తులు విత్తన అమ్మకాలు చేపత్తితే, వ్యవసాయ అధికారులు రిపోర్ట్ చేయాలని తెలిపారు. రైతులకు అవగాహనకై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, శ్రీనివాస రెడ్డి, ఏవోలు రాజు, ఛాయా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కానిస్టేబుల్ రత్నకుమారిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రత్నకుమారి ఇటీవల హైదరాబాద్ నందు నిర్వహించిన "పాన్ ఇండియా ఓపెన్ మీట్" లో 100 మీటర్స్,400 మీటర్స్ హర్డిల్స్ జంప్ విభాగాలలో బంగారు పతకాలను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ మహిళా కానిస్టేబుల్ అధికారి అయిన రత్నకుమారిని తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలలో తనకున్న మక్కువతో రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయి పోటీలలో పతకాలను సాధిస్తున్న రత్నకుమారి భవిష్యత్తులో కూడా మరెన్నో విజయాలను సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఇట్టి క్రీడా పోటీలలో మరింతగా విజయాలు సాధించడానికి తమ వంతు ప్రోత్సాహం అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,3టౌన్ సీఐ శివ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

**-తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ వేన్ రెడ్డి.**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారి గడ్డ నివాసిని కానుగుల సత్యవతి వెంకటయ్య 41,సం"లు ఉపాధ్యాయ వృత్తిలో సుదీర్ఘమైన సేవలందించి పిల్లల మదిలో హృదిలో,కొలువై జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందితమస్సును తుంచి,ఉషస్సును పంచి,చిరు దివ్వెలను ప్రజ్వలిత జ్యోతులుగా మార్చి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది,నేడు ఉద్యోగ విరమణ చెందుతున్న కానుగుల సత్యవతి వెంకటయ్యకి,మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారిని సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్,రామాలయం గుడి చైర్మన్ బొబ్బిళ్ల మురళి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడుగు శ్రీనివాస్,అను బాయ్,బొడిగె బాల కృష్ణ,ఎక్స్ ఎంపీపీ చిక్క నరసింహా,పి ఆర్ టి యు అధ్యక్షుడు మోటె సత్తయ్య,బాల్యం వెంకట చలపతి, రిటైర్మెంట్ ఉపాధ్యాయ అధ్యక్షుడు బీమిడి మోహన్ రెడ్డి,ఆవుల యేసు,ఏజాస్, చిలువేరు శ్రీశైలం, జమీర్,రాకేష్ రెడ్డి,కరీం పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం కొక్కిరేణి లో పొంగులేటి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మీ అందరికీ ఇచ్చిన మాట ప్రకారం మీ సమస్యలు తీరుస్తా. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు ఇళ్లు, గ్రామాల్లో అంతర్గత రహదారులు,రేషన్ కార్డులు ఇస్తాం. ఎన్ని కోట్లయిన త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తాం. పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళు ఇస్తాం. వ్యవసాయానికి కూడా ప్రణాళికలు తయారు చేస్తున్నాం. వచ్చే వర్షాకాలం పాలేరు రిజర్వాయర్ లో నీరు లేకపోయినా సాగునీటి కి ఇబ్బంది లేకుండా పరిష్కరిస్తాం. మీ ఇంటి పెద్దకొడుకుగా ఉండి మీ అందరి సమస్యలు తీరుస్తా. ఏ ఇబ్బంది వచ్చినా అధైర్య పడొద్దు, నాకు చెపితే మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. మీరు పడ్డ కష్టానికి ప్రతి ఫలం తప్పకుండా ఇస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు...

**-వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య...**



**తరంగాలు /జఫర్గడ్/**

నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య హెచ్చరించారు. శుక్రవారం జఫర్గడ్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులలో ఎమ్మార్వో, ఎస్సై ,వ్యవసాయ అధికారులతో కలిసి వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన మోసం చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు విక్రయించాలని సూచించారు. అదేవిధంగా విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు. ప్రతి షాప్ లో నిర్వాహకులు స్థానిక వివరాలను తెలిపే సూచికల బోర్డు ఏర్పాటు చేయాలని, రైతులకు విత్తనాలు పురుగుల మందులను అమ్మినపక్షంలో వారి వివరాలను పొందుపరచాలన్నారు. రైతులను మోసం చేసినప్పుడు ఫిర్యాదులు అందితే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు సైతం వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలను కొనుగోలు చేయాలని నకిలీ విత్తనాలు కొనుగోలు చేయొద్దు అన్నారు. నిత్యం తనిఖీలు ఉంటాయని వ్యాపారులు అధిక ధరలు విక్రయించినట్లు తెలిసినట్లయితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఆంజనేయులు, ఎస్సై రవి యాదవ్ ,వ్యవసాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శీనన్న ఎన్నికలప్పుడే వచ్చే టైపు కాదు

-పాలేరు నా సొంతిల్లు చక్కబెట్టుకునే బాధ్యత నాది
-మూడేళ్లలోపే అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు-ఏడాదిలోపు రోడ్లు, డ్రైనేజీలు పూర్తిచేయిస్తా
-తాగునీరు, సాగునీరుకి ఇబ్బందులు రానివ్వను



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

తిరుమలాయపాలెం మండలంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా పొంగులేటి మాట్లాడుతూ..ఎన్నికలప్పుడు మాత్రమే ఓట్లకోసం వచ్చే టైపు మీ శీనన్న కాదనీ, ఇప్పుడు ఎన్నికలు లేవు... ఓట్లు అడగాల్సిన అవసరం లేదనీ మీ ఆశీస్సులు... దీవెనలతో ఇక్కడి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిని అయిన నేను మీ సమస్యలెంటో నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కారించేందుకు వచ్చాను. మీరు నాకిప్పుడు ప్రతి వినతిని పరిశీలించి.. వాటిన్నింటిని వీలైనంత త్వరగా పరిష్కారింపజేసేందుకు కృషిచేస్తానని పొంగులేటి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి, ఎర్రగడ్డ, గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్లచెర్వు, బీరోలు, ఏలువారి గూడెం, బంధంపల్లి, బచ్చోడుతండా, సోలిపురం, రాజారాం, పైనంపల్లి, జూపెడ, కాకరవాయి, సుద్దవాగుతండా, ముజాహిద్ పురం, ఏనుకుంట తండా, మంగళిబండతండా, రఘునాథపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి ఇళ్లు, రేషన్ కార్డు, పెన్షన్లు, రోడ్లు, కరెంటు, డ్రైనేజీలు తదితర సమస్యల పై ఇచ్చిన వినతులను స్వీకరించారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటాల్లోనే... పాలేరు నా సొంతిల్లు... చక్కబెట్టుకునే బాధ్యత నాదే..మీ ఇంటి పెద్దకొడుకుగా నన్ను భావించి... అత్యధిక మెజారిటీతో నన్ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి మంత్రిగా నాకు అవకాశం కలిగేలా సహకరించిన మీ రుణం తప్పకుండా తీర్చుకుంటా... రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్లలో ప్రతీ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు దక్కేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఆ ఇంటి మంత్రిని నేనే కాబట్టి పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ ఒక్కరికీ మూడేళ్లలోపే ఇల్లు దక్కేలా చూస్తానని మీకు హామీ ఇస్తున్నా..! అదేవిధంగా ఏడాదిలోపే నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలు పూర్తిచేయిస్తా,తాగునీరు, సాగునీరుకి ఇబ్బందులు రాకుండా చూసుకుంటాను. విద్యా, వైద్యం, ఆరోగ్యం ఇలా ఏ రకమైన సమస్య వచ్చినా తీర్చే బాధ్యత నాదంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ లో వాహనాల తనిఖీ

-వాహనదారులు సరియైన నెంబర్ ప్లేట్లు ధ్రువ పాత్రలు లేనిచో సీజ్ ఎస్ఐ మహేందర్ లాల్.



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకి పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ ఈ తనిఖీల్లో నెంబర్ ప్లేట్ లేని పలు వాహనాలను సీజ్ చేశామని అన్నారు.పలు వాహనాలకి సంబంధిత ధ్రువపత్రాలు లేని కారణంగా సీజ్ చేశామని తెలిపారు. ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్స్ ఉండాలని సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలి

-అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్



**తరంగాలు /ఖమ్మం టౌన్/**

ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ అధికారులతో ధరణి, రిజిస్ట్రేషన్ పెండింగ్ పై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్ అప్లోడ్ ప్రక్రియ లో వేగం పెంచాలన్నారు. తహాశీల్దార్లు ఫిజికల్ ధరణి ఫైళ్లను అప్లోడ్ చేస్తే, ఆర్డీవోల లాగిన్ కు వస్తాయని, ఆర్డీవోలు పరిశీలించి అదనపు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. పెండింగ్ స్లాట్ల పరిష్కారం పూర్తి చేయాలన్నారు. జూన్ 7న జిల్లా కలెక్టర్, ధరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్, పెండింగ్ రిజిస్ట్రేషన్ స్లాట్ల పై సమీక్ష నిర్వహించనున్నారని, ఆలోగా పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, జిల్లాలోని తహాశీల్దార్లు పాల్గొన్నారు.

## విత్తనాలు కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం



**నర్సింహులపేట -తరంగాలు న్యూస్**

నర్సింహులపేట మండలంలో కలెక్టర్ గారి ఆదేశాల మేరకు విత్తనాలు కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రెవిన్యూ శాఖ పోలీస్ శాఖ ,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగరాజు, ఎస్సై జి సతీష్ కుమార్, మరియు ఏవో రామకృష్ణ పాల్గొనడం జరిగింది. ఫర్టిలైజర్ షాపులో తనిఖీలో భాగంగా లైసెన్సులు, బిల్ బుక్స్,రైతు విక్రయ నమోదు రిజిస్టర్,స్టాక్ రిజిస్టర్స్ , మరియు స్టాక్ బోర్డు వివరాలు తనిఖీ చేయడం జరిగింది. డీలర్లకు సూచనలు చేయడం జరిగింది. 1. ఎమ్మార్పీ రేటుకు మాత్రమే అమ్మాలి 2.బిల్ మీద విత్తనానికి సంబంధించిన పూర్తి డీటెయిల్స్ రాసి ఇవ్వాలి 3. డిమాండ్ ఉన్న విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది 4. అనుమతి లేని విత్తనాలు మరియు నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే లైసెన్సు రద్దు చేయడంతోపాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది 5. గ్రామాల్లో నేరుగా విత్తనాలు విక్రయించడం నిషేధం అందుకు విరుద్ధంగా ఎవరైనా విక్రయించినట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. 6. మిర్చి విత్తనాలు అమ్మే డీలర్లు విత్తనానికి సంబంధించిన జీవోటీ సర్టిఫికెట్ కలిగి ఉండవలెను 7. విత్తనాల భౌతిక నిల్వలు బిల్ బుక్స్,స్టాక్ పుస్తకములలో, గల నిల్వలతో సరిపోవలెను. పై విషయాలు అన్నీ డీలర్లు అందరూ కచ్చితంగా పాటించాలని చెప్పడం జరిగింది.

# రైతులకు అవసరమైన విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**



రైతులకు అవసరమైన విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక బర్మా షెల్ రోడ్, గాంధీ చౌక్ లోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలో స్టాక్, అమ్మకం రశీదులను పరిశీలించారు. స్టాక్ బోర్డ్ లో నమోదులు ఖచ్చితంగా ఉండాలన్నారు. విత్తనాల ప్యాకెట్లు క్యూ ఆర్ కోడ్ లు పరిశీలించారు. దుకాణాల లైసెన్సులు తనిఖీ చేసి, స్టాకు, అమ్మకం వివరాలు తనిఖీ చేశారు. ఏ పంట విత్తనాలు, ఏ రకాలు రైతులు అడుగుతున్నారని దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలుకు వచ్చిన రైతులతో సంభాషించారు. పోయినసారి ఏ పంట వేశారు, ఈ సారి ఏ పంట వేస్తున్నది అడిగారు. అన్ని బ్రాండ్ల విత్తనాలు ఒకటేనని, ఒకటే బ్రాండ్ అందరూ కొని, ఆ బ్రాండ్ విత్తనం డిమాండ్ పెంచి నష్టపోవద్దని, ఏ బ్రాండ్ అయిన వాతావరణ పరిస్థితులు, నిర్వహణపైనే దిగుబడి వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం 2024 పంటకు జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు, రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాల విక్రయం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దని. ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోళ్లు చేసిన డీలర్ నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయే వరకు భద్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వానకాలం సీజన్ కు గాను పత్తి పంట సాగయ్యే 2 లక్షల ఎకరాలకు అవసరమైన 4 లక్షల ప్యాకెట్లకు గాను, జిల్లాలో ఇప్పటికే 4 లక్షల 50 వేల ప్యాకెట్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇంకనూ లక్షకు పైగా ప్యాకెట్లు తెప్పించడానికి కార్యాచరణ చేశామన్నారు. ఇప్పటివరకు 45 వేల ప్యాకెట్లు మాత్రమే అమ్మకం జరిగినట్లు అన్నారు. ఈ వాన కాలంలో వ్యవసాయ శాఖ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగ, పిల్లి పెసర విత్తనాలను 60 శాతం సబ్సిడీపై అందించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాకు 21 వేల క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనాల కేటాయింపుకు గాను, 14 వేల క్వింటాళ్ల జిల్లాకు చేరుకోగా, 11 వేల క్వింటాళ్ల అమ్మకాలు జరిగినట్లు, 3 వేల క్వింటాళ్లు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంకనూ కావాల్సిన విత్తనాలు త్వరలో రానున్నట్లు అన్నారు. విత్తనాల కొరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, జిల్లాలో అవసరానికి మించి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రశాంతంగా రైతులు కొనుక్కోవచ్చని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ మండలం వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వరి సదస్సుకు సన్నాహాలు ముమ్మరం

-ఈ నెల 7,8 వ తేదిన తాజ్ కృష్ణ హెూటల్ లో సదస్సు

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**



ప్రపంచ వరి సదస్సు జూన్ 7 8 తారీకుల్లో హైదరాబాద్ తాజ్ కృష్ణ హెూటల్లో జరగనుంది. వివిధ దేశాల నుండి వరి శాస్త్రవేత్తలు ఈ వరిసదస్సులో పాల్గొనే అవకాశం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఇప్పటికే సన్నాహాలు ముమ్మరం ఇస్తున్నామని తెలియజేశారు.ఈ సదస్సును నిర్వహిస్తున్న అంతర్జాతీయ పంటల సంస్థ ( కాలిఫోర్నియా, అమెరికా) యొక్క డైరెక్టర్ శ్రీమతి మెర్సిడెజ్ జోన్స్ తో పాటు స్థానిక నిర్వహకులు అయిన ప్రొ. అల్దాస్ జానయ్య నేడు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి సదస్సుకు సంబంధించిన నిర్వహణ అంశాలు వివరించారు.ఈ సదస్సుకు దాదాపు 150 మంది విదేశి వరిధాన్యం ఎగుమతిదారులు, దిగుమతిదారులతో పాటు అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (పిలిప్పైన్స్) నుండి ప్రముఖ వరి శాస్త్రవేత్తలు, దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి దాదాపు మరో 150 మంది వరి ఎగుమతిదారులు, వరి విత్తన కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొంటున్నట్టు తెలిపారు.వీరితో పాటు రాష్ట్రంలోని దాదాపు 30 మంది అభ్యుదయ రైతులు, 30 మంది రైస్ మిల్లర్లు కూడా పాల్గొంటున్నారు. ఈ సదస్సులో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ కూడా భాగస్వామ్యం పంచుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వరి ఎగుమతిదారులకు ఇది ఒక మంచి సువర్ణావకాశమన్నారు. ఈ సదస్సులో మన దేశీయ వరి ఎగుమతిదారులు, ఇతర దేశాల నుండి వచ్చే ధాన్యం దిగుమతిదారులతో నేరుగా సంప్రదింపులు జరిపుకొనే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా మనం ఎగుమతిచేసే వరిధాన్యం అనేది ఇతర దేశాల దిగుమతిదారులకు అనుకూలంగా ఉన్నాయా, లేదా అని తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఏఏ దేశాలలో ఏ రకం వరి దిగుమతులకు డిమాండ్ ఉన్నది. ఎలాంటి నాణ్యతగల వరి రకాలు మన దేశం నుండి ఎగుమతిఅవుతున్నాయి అనే విషయాలు తెలుసుకునే అవకాశాన్ని ఈ సదస్సు కల్పిస్తుంది. దీంతోపాటు ఎలాంటి అధునాతనమైన రైస్ మిల్లర్లు వాడి ఎగుమతికి కావాల్సిన నాణ్యతను పాటించేవిధంగా రైస్ మిల్లర్లకు అవగాహన చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా వరిపండించే అభ్యుదయ రైతులు, ఎలాంటి యాజమాన్య పద్ధతులు పాటించి ఏ రకం వరి పండించినట్టయితే ఎగుమతికి అనుకూలమైన ధాన్యాన్ని పండించవచ్చొ తెలుసుకునే అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.అంతేకాకుండా అంతర్జాతీయ వరి సంస్థ నుండి పాల్గొనే శాస్త్రవేత్తల నుండి విత్తనొత్పత్తిలో అందుబాటులో ఉన్న అధునాతన పరిజ్ఞానంను విత్తన పరిశ్రమ ప్రతినిధులు, అభ్యుదయ రైతులు తెలుసుకునే అవకాశాన్ని ఈ సదస్సు కల్పిస్తుంది. ఈ సదస్సులో భాగంగా దాదాపు 20 మంది విదేశి, దేశీయ పరిశ్రమలు వారివారి ఉత్పత్తులను ఎగుమతులకు అనుగుణమైన వరిరకాలను ప్రదర్శిస్తారు. ఈ సమాచారం ఇటు రైతులకు, దేశీయ వరి ఎగుమతిదారులకు ఎంతో ఉపయోగకరం. అందువలన మొట్టమొదటిసారిగా భారతదేశంలో నిర్వహించబడే ఈ ప్రపంచ వరి సదస్సులో ఇటు వరి విత్తన పరిశ్రమప్రతినిధులు, రైస్ మిల్లర్లు, వరి ఎగుమతిదారులతో పాటు వివిధ ఆహార ఉత్పత్తుల పరిశ్రమల ప్రతినిధులు కూడా పెద్దఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల కోరారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# గ్రూప్ 1పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ -తరంగాలు న్యూస్

జిల్లాలో జూన్ 9వ తేదీన జరగనున్న గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్ టోప్పో, ఎం.డేవిడ్ తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 4,412మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారని వారు పేర్కొన్నారు పరీక్ష కేంద్రాల వద్ద 3 కిలోమీటర్ల మేరకు 144 సెక్షన్ అమలు చేస్తామన్నారు అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించాలన్నారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో దివ్యాంగులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలు కల్పించాలన్నారు.పరీక్ష నిర్వహణకు నియమించిన వివిధ విభాగాల అధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు నోడల్ అధికారి ఆధ్వర్యంలో పోలీసు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు అవసర మైన శిక్షణ అందించాలన్నార పరీక్షలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు ఎల్.అలివేలు, నరసింహారావు,డి.ఎం.హెచ్.ఓ. డా.కలావతి బాయి,డి.ఈ.ఓ రామారావు, విద్యుత్ అధికారి నరేష్, ఇంటర్మీడియేట్ అధికారి సత్యనారాయణ, ఆర్.సి.ఓ శ్రీనివాస రావు, ఆర్టీసి డి.ఎం శివప్రసాద్, మహబూబాబాద్ ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, కలెక్టరేట్ పరీక్షల విభాగం పర్యవేక్షకురాలు భద్రకాళీ, సంబంధిత పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.

# విత్తన షాపులను తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్

-కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు
-రైతులు రసీదులను భద్రపరుచుకోవాలి
-నాలుగు తనిఖీ బృందాల ఏర్పాటు
-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెడంగే.





తరంగాలు ప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం

వ్యవసాయం చేసే రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని,విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రసీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెడంగే తెలిపారు.శుక్రవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని పలు విత్తన డీలర్ల షాపులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కే అనురాధ తో కలిసి తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలలో విత్తన షాపులకు సంబంధించిన లైసెన్స్ వాటి యొక్క గడువు కాలము,స్టాక్ బోర్డ్ వివరాలు,విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీల యొక్క పత్రాలను, ఇన్వాయిస్ బిల్లులను పరిశీలించారు.పత్తి విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్ లను పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలను డీలర్ ను అడిగి తెలుసుకున్నారు.అలాగే రైతులకు విత్తనాలు కొన్న తర్వాత ఇచ్చే రసీదులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అధీకృత విత్తన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి చక్కటి దిగుబడి పొందాలని సూచించారు.విత్తన డీలర్లు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని అలాగే రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ డీలర్లు అనుమతి లేని విత్తనములు నకిలీ విత్తనములు ప్యాకింగ్ చేయకుండా లూస్ గా ఉన్న విత్తనములు రైతులకు అందుబాటులో ఉంచకూడదని తెలిపారు.అదేవిధంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తన బ్యాగు మీద విత్తన తయారీ తేదీని,గడువు తేదీలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని తెలిపారు.బీటీ టు పత్తి విత్తనాలు అన్ని రకాలు ఒకే రకమైన దిగుబడి ఇస్తాయి కాబట్టి రైతులు దయచేసి ఒకే రకం పత్తి విత్తనాలు డిమాండ్ చేయకుండా నచ్చిన విత్తనాలను తీసుకోవాల్సిందిగా సూచించారు. విత్తనాలు కొన్న తర్వాత తప్పనిసరిగా రైతు డీలర్ల సంతకంతో కూడిన రసీదును తీసుకోవాలని సూచించారు. ఎరువులు,విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా లూస్ పత్తి విత్తనాలు, ఎటువంటి ప్యాకింగ్ లేకుండా ఉండే విత్తనాలను,బీటి త్రీ పత్తి విత్తనాలు అమ్మినట్లయితే వారి దగ్గర కొనకూడదని రైతులకు తెలిపారు. ప్రభుత్వ అధికారులకు అటువంటి నకిలీ విత్తనాలపై సమాచారం ఇవ్వాలని,రైతులకు కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ 7288878404 ద్వారా,పరిష్కరించుకోవాలని కోరారు.రైతులు ఖాళీ విత్తన ప్యాకెట్లను కూడా వ్యవసాయ సీజన్ పూర్తి అయ్యేంతవరకు భద్రపరచుకోవాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా 240 విత్తన డీలర్లను,గోదాములను విస్తృతంగా తనిఖీ చేయుటకు వ్యవసాయ శాఖ తరపున నాలుగు తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.అలాగే ప్రతి మండలంలో మండల వ్యవసాయ అధికారి, తహసీల్దారు,పోలీస్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో మండల స్థాయి తనిఖీల బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని,నకిలీ విత్తనాలు రాకుండా, అలాగే డీలర్లుగాని, డిస్ట్రిబ్యూటర్లుగాని పత్తి విత్తనాలు,ఇతర విత్తనాలనుగాని బ్లాక్ మార్కెట్ చేయకుండా, విత్తనాల కొరత సృష్టించకుండా తగు జాగ్రత్తతీసుకుంటున్నామని తెలిపారు.పత్తి విత్తన షాపులను పరిశీలించి రిపోర్టునుఅందజేయాలని తనిఖీ బృందాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలియజెచేశారు. అనంతరం చౌటుప్పల్ మండల కేంద్రంలోని జై కేసారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను వేగవంతముగా పూర్తి చేయాలని తెలిపారు. మూడు రోజులలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని మొత్తం తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశాలుఇచ్చారు.జిల్లాలో సరిపడా పత్తి విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉన్నాయి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే అనురాధ యాదాద్రి భువనగిరి జిల్లాలో రైతులకు సరిపడా పత్తి విత్తనాలు,ఎరువులు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని యాదాద్రి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కే అనురాధ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ తో కలిసి పలు విత్తన డీలర్ల షాపులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై పీడి యాక్ట్ కేసు పెడతామని హెచ్చరించారు.రైతులు లైసెన్సులు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి అధిక దిగుబడి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ వ్యవసాయ అధికారి బి దేవ్ సింగ్,మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏఈ ఓ,విత్తన డీలర్ దాచేపల్లి శ్రీనివాస్, ఎంఆర్ఐ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలి.

## -అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్.



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /

ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాటి కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ జిల్లా అధికారులను ఆదేశించారు శుక్రవారం ఐ.డి. ఓ.సి, కార్యాలయం లో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 3వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లాలోని అన్ని ఆవాస ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడిఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు అదేవిధంగా ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహనలో భాగంగా, పాఠశాలల్లోని ఎకో క్లబ్స్ ఆధ్వర్యంలో, సమ్మర్ క్యాంప్స్ నిర్వహించాలని, సంబంధిత షెడ్యూల్ ని కూడా అందరికీ తెలియజేసి, సక్రమంగా అమలయ్యేలా చూడాలని అధికారులను సూచించారు ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పి. పి.టి లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, అడిషనల్ డిఆర్డిఓ రవి, డి.డి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు , జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య , జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి ఇందిర, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, జిల్లా సైన్స్ అధికారి, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి బడిబాట కార్యక్రమాలు



తరంగాలు/ జఫర్గడ్

మండల కేంద్రంలోని బడిబాట సన్నాహక సమావేశం ఎంఎన్ఓ పర్వేజ్ అధ్యక్షతన మండల పరిషత్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో సుమన్ , ఎస్సై రవి యాదవ్ ,మెడికల్ ఆఫీసర్ విష్ణు, ఏపిఎం సురేందర్, ఐ సి డి సి ఎస్ సూపర్వైజర్ ,మండల సమైక్య సెక్రెటరీ రేణుక పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎం ఎన్ ఓ ఎంపీడీవో మాట్లాడుతూ ఈ బడిబాటను విజయవంతం చేయడంలో గ్రామ పరిధిలో ఉన్న ప్రతి శాఖ వారు మూడు నుండి 19 వరకు నిర్వహించే కార్యక్రమాల్లో ఆయా గ్రామాలలో పాల్గొనాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తే వచ్చే లాభాలను తల్లిదండ్రులకు వివరించి బడిలో ఇటీవల మన ఊరు మన బడి మరియు ఏ ఏ పీ సి లో చేపట్టిన భౌతిక వనరుల గురించి వివరిస్తూ ప్రభుత్వము ఇచ్చే వసతులలో భాగంగా ఉచిత యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ స్కాలర్షిప్ డిజిటల్ విద్యాబోధన ఆహ్లాదకరమైన విద్యాబోధన గురించి ఆయా ఆవాసాలలో ఉన్న తల్లిదండ్రులను కలిసి వారికి వివరించాలని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాల కు వెళ్లకుండా విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి విద్యార్థుల నమోదు పెంచాలన్నారు. సమావేశంలో ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు మహిళా మండలి అధ్యక్షులు సిఆర్పిలు పుట్ట స్వామి, బాబు ,సునీత, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

సాయంత్రం 6.30 గంటల తర్వాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలన్న ఈసీ
-ప్రజాప్రాతినిథ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం నిబంధనలు పాటించాలని స్పష్టీకరణ
-లోక్ సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు, 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు




లోక్ సభ ఎన్నికల తుది దశ పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత రానున్న ఎగ్జిట్ పోల్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ץ సాయంత్రం నిర్ణీత సమయం కంటే ముందు ఫలితాలను ఇవ్వకూడదని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. సాయంత్రం 6.30 గంటల తర్వాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలని తెలిపింది. ప్రజాప్రాతినిథ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం నిబంధనలు పాటించాలని పేర్కొంది లోక్ సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, అలాగే దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలలోని 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. రేపటి వరకు ఎగ్జిట్ పోల్ ఫలితాలను ఈసీ బ్యాన్ చేసింది. పూర్తిస్థాయిలో పోలింగ్ ముగిసిన తర్వాతే అంచనాలు వెల్లడించాలని పేర్కొంది.

# మున్సిపల్ నూతన చైర్మన్ గా ఎన్నికైన 6వ వార్డు కౌన్సిలర్ మేకల రమ్య నాగరాజు




తరంగాలు-నాగర్ కర్నూల్

కొల్లాపూర్ నియోజకవర్గంలో కొల్లాపూర్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా 6వ వార్డు కౌన్సిలర్ మేకల రమ్య నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించిన చుక్కాయిపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ పసుపుల నరసింహ గారు, హరిప్రసాద్ పాండ్య గారు,మల్లెల వెంకటస్వామి గారు,బంకల శేఖర్ గారు,యూత్ కాంగ్రెస్ నాయకులు బింగి మహేష్ యాదవ్, మదుగం రాజేష్ యాదవ్ గారు తదితరులు..

# మధ్యతరగతి కుటుంబాలే టార్గెట్..!!

**-ప్రవేట్ విద్యా సంస్థలో నియంత్రణ ఏది..!!!**
**-ఎస్ఎస్ఎఫ్ తరఫున వసూలు చేయొద్దని చేస్తే స్కూల్ లపై చర్యలు తీసుకుంటామని డిమాండ్**

పినపాక /తరంగాలు

ప్రైవేట్ విద్యాసం స్థల యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ దోపిడికి పాలపడుతున్నారు వారిని శిక్షించాలని ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రేమ్ కుమార్ భద్రాది జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు జిమ్మిడి ప్రకాష్ తెలిపారు. ప్రతి విద్యాసంవ త్సరం 20 నుండి 30శాతం వరకు ఫీజులు పెంచుకుపో తున్నారు. పాలకులు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపి డికి కళ్లెం వేస్తామని ఏళ్ళ తరబడి నుండి చెబుతున్న ఆచ రణలో పెట్టడం లేదు. దీంతో యాజమాన్యాలు ఎవరికి వారు ఫీజులు పెంచుకుంటూ పోతుండడంతో పేదింటి విద్యార్థులకు ప్రైవేట్ విద్య అందని ద్రాక్షలా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అధికారులు తెలిపిన లెక్కల ప్రకారం చాలా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. యాజమాన్యాలు ఎల్ కేజీ నుండి మొదలుకొని పదవ తరగతి వరకు వేలల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఖమ్మం, కొత్తగూడెం ,ఇల్లందు, మధిర ,పినపాక, సత్తుపల్లి, భద్రాచలం, ఇంకా నియోజకవర్గాల పరిధిలో ప్రైవేట్ పాఠశాలలు పెద్ద మొత్తంలో ఉండగా కనీసం మండల కేంద్రంలో రెండు నుండి మూడు, ఇక చాలా ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. యాజమాన్యాలు వసూళ్లు చేస్తున్న ఫీజుల విషయాన్ని పరిస్థిలిస్తే ఎల్ కేజీ చదివే విద్యార్థికి రూ. 25వేల నుండి మొదలుకొని రూ. 40వేల వరకు వసూళ్లు చేస్తున్నారు. ఇలా 5వ తరగతి వరకు ప్రతి సంవత్సరం తరగతికి 20 నుండి 30శాతం వరకు ఫీజులు పెంచుకుంటుపోతున్న



పరిస్థితి. 6వ తర గతి తరువాత ఐఐటీ ఫౌండేషన్ పేరుతో అదనంగా వసూళ్లు చేస్తున్నారు. 6వ తరగతి విద్యార్థికి 60వేల నుండి 75వేల వరకు ఫీజు తీసుకుంటున్నారు. 10వ తర గతి విద్యార్థులకు రూ. 80 నుండి రూ.1.5లక్షల ఫీజును ముక్కుపిండి వసూళ్లలు చేస్తున్నారు. దీనిక తోడు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఐఐటీ, టాలెంట్, ఈ కొత్త కొత్త పేర్లతో ఇల్లు వంటి ఆకర్షణీయమైన పేర్లతో కార్పోరేట్ స్థాయిలో విద్యను అందిస్తామంటూ బ్రోచర్లను ముద్రిస్తూ గ్రామ స్థాయిలో నుండి మొదలుకొని పట్టణ స్థాయి వరకు పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహిస్తున్నారు. దీనికి తోడు పాఠ శాలలో పని చేయాలంటే ప్రతి ఉపాధ్యాయులకు, సిబ్బందికి అడ్మిషన్లు చేపించాలనే నిబంధనలు పెడుతు న్నారు.

**ఫీజు నియంత్రణ ఏది..?**

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. విద్యాసంవత్సరం ప్రారంభంలో కాస్తా హడావుడి చేస్తూ వారి దోపిడిని అడ్డుకట్ట వేస్తామని ప్రకటనలు చేస్తూ చేతులు దులుపు కుంటున్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గ్రహిం చిన సామాన్యులు సైతం తమ పిల్లల భవిష్యత్ కోసం వారి తహతకు మించి ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్ల లను చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీన్ని ఆస రగా చేసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలల యాజమా న్యాలు ఇదే అదునుగా చేసుకోని వారిని జలగల్లా పీల్చు కుంటూ ఫీజుల దోపిడికి పాల్పడుతున్నారు. గత పాల కులు ఫీజు నియంత్రణ కోసం ఎన్నో జీఓలు ఇచ్చారు. అవి ఏవి కూడా అమలుకు నోచుకోలేదు. వసూళ్ల చేసిన ఫీజుల్లో యాజమాన్యాలు 50శాతం వేతనాలకు, 15శాతం పాఠశాల నిర్వహణకు, మరో 15శాతం విద్యుత్, అద్దెకు, ఇంకో 15 శాతం సిబ్బంది బీమా భవి ష్యత్ నిధికి కేటాయించాలని నిబంధనలు జారీ చేసిన ఎక్కడ కూడా ఇది అమలుకు నోచుకోకపోవడం గమ నార్హం ప్రతిదీ వ్యాపారమే. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యతో పాటు ప్రతిది వ్యాపారంగానే చూస్తున్నారు. విద్యార్థుల నుండి అందినకాడికి దోచుకునేందుకు యూనిఫాంల నుండి మొదలుకొని టై, బెల్టు, షూలతో పాటు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు, పెన్ను. పెన్సీల్ ల వరకు అమ్మేందుకు ప్రత్యేకంగా స్కూల్ ఆవరణంలోనే దుకాణాన్ని తెరుస్తున్నారు. ఏ విద్యార్థికి ఏది అవసరం ఉన్న అందులోనే కొనుగోలు చేయాలన్న నిబంధన పెడుతున్నారు. ఆ వస్తు వులను బహిరంగ మార్కెట్ కంటే 50శాతం అధిక ధర లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. విద్యార్థుల తల్లి దండ్రుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకోవడంతో పాటు ప్రభుత్వ ఆజమాయిషి లేకపోవడంతో వీరు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుంది. ఇప్పటికైన పాలకులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల దోపిడికి కళ్లెం వేయ్యాలని విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి జాడి దినేష్, దుర్గం ప్రవీణ్, ములుగు జిల్లా ఎంఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బాడిశ సువాస్, పాల్గొన్నారు.

## రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్



నర్సింహులపేట -తరంగాలు న్యూస్

నర్సింహులపేట మండలంలో కలెక్టర్ గారి ఆదేశాల మేరకు విత్తనాలు కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రెవిన్యూ శాఖ పోలీస్ శాఖ ,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ %ఎష్ట్ర% నాగరాజు, ఎస్సై జి సతీష్ కుమార్, మరియు ఏవో రామకృష్ణ పాల్గొనడం జరిగింది. ఫర్టిలైజర్ షాపులో తనిఖీలో భాగంగా లైసెన్సులు, బిల్ బుక్స్,రైతు విక్రయ నమోదు రిజిస్టర్,స్టాక్ రిజిస్టర్స్ , మరియు స్టాక్ బోర్డు వివరాలు తనిఖీ చేయడం జరిగింది. డీలర్లకు సూచనలు చేయడం జరిగింది 1. ఎమ్మార్పీ రేటుకు మాత్రమే అమ్మాలి. 2.బిల్ మీద విత్తనానికి సంబంధించిన పూర్తి డీటెయిల్స్ రాసి ఇవ్వాలి 3. డిమాండ్ ఉన్న విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 4. అనుమతి లేని విత్తనాలు మరియు నాసిరకం విత్తనాలు అమ్మినట్లయితే లైసెన్సు రద్దు చేయడంతోపాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది. 5. గ్రామాల్లో నేరుగా విత్తనాలు విక్రయించడం నిషేధం అందుకు విరుద్ధంగా ఎవరైనా విక్రయించినట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. 6. మిర్చి విత్తనాలు అమ్మే డీలర్లు విత్తనానికి సంబంధించిన జీవోటీ సర్టిఫికెట్ కలిగి ఉండవలెను. 7. విత్తనాల భౌతిక నిల్వలు బిల్ బుక్స్,స్టాక్ పుస్తకములలో, గల నిల్వలతో సరిపోవలెను. పై విషయాలు అన్నీ డీలర్లు అందరూ కచ్చితంగా పాటించాలని చెప్పడం జరిగింది.

## సాంస్కృతిక కళలను ప్రోత్సహించాలి



తరంగాలు న్యూస్ - తలకొండపల్లి

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఖానపూర్ గ్రామంలో నిర్వహించిన (జె ఎస్ డాన్స్ అకాడమీ) వేసవి డాన్స్ శిక్షణ శిబిరం తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక ముగిపు కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్ రెడ్డి ఈ సంధర్భంగా మాట్లాడుతూ సాంస్కృతిక కళలను ప్రోత్సహించాలని, పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను ఇటువంటి వేదికల ద్వారా వెలికితీయాలని అన్నారు దానికోసం తన వంతు సహాయంగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సరితా గణేష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,డాన్స్ అకాడమీ డైరెక్టర్ శేఖర్, వడ్డెమోని శివకుమార్, సతీష్, ప్రవీణ్, శివ తదితరులు పాల్గొన్నారు.


## ఎంపీడీవో వీక్లీ రివ్యూ మీటింగ్



తరంగాలు న్యూస్ -వెల్దండ

వెల్దండ మండలం లో ఎంపీడీవో ఆఫీసులో సమావేశంలో ఎంపీడీవో,యం పి ఓ, ఎ పి ఓ, ఈ సి, టెక్నికల్ అసిస్టెంట్లూ, పంచాయతీ సెక్రెటరీ లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు కావడం జరిగింది. ప్రతి గ్రామపంచాయతీ కీ ఐదు ఎకరములు పండ్ల తోటలు ప్రతి గ్రామ పంచాయతీకి ఐదు ఫారం పొండ్స్ నిర్మించవలెను ప్రతి గ్రామపంచాయతీలో ఐదు వేల రెండు వందలు హరితహారం ఎస్టిమేషన్లు తయారు చేయవలెను

## బంక్వెట్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి



తరంగాలు న్యూస్-వనపర్తి

ప్రముఖ న్యాయవాది మున్నూరు రవీందర్ నిర్మించిన నూతన లక్ష్మీకృష్ణ బంక్వెట్ హాల్ ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. శరవేగంతో అభివృద్ధి చెందుతున్న జిల్లా కేంద్రంలో ప్రజలకు అన్ని వసతులు ఉన్న ఫంక్షన్ హాల్స్ రావాల్సింది అని ఈ కార్యక్రమానికి పూనుకున్న రవీందర్ అభినందనీయులు అని మాజీ మంత్రి అన్నారు.

మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్ , వాకిటి శ్రీధర్,రమేష్ గౌడ్, జాతృనాయక్,సయ్యద్ జమీల్,చిట్యాల రాము ఉన్నారు.

# 'బహిరంగ ప్రదేశాలలో ధూమపానము చేయడం నిషేధం

**-100 రు నుండి 1000 వరకు జరిమానా"**
**-జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి**

మహబూబాబాద్ -తరంగాలు న్యూస్

సిగరెట్లు, బీడీలు, చుట్టల రూపంలో పొగతాగడం.. పొగాకు ఉత్పత్తులను తినడం ఇప్పుడు చాలా మందికి అలవాటుగా మారిందనీ వీటి వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ హెచ్చరిస్తున్నా కూడా ఈ అలవాటు నుంచి బయటపడటం లేదనీ పొగాకును ఏ రూపంలో తీసుకున్నా అది ఆరోగ్యానికి హానికరమని.. ఇది శరీరంలోని అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి పేర్కొన్నారు ఈరోజు ఐ డి ఓ సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) ప్రతి సంవత్సరం మే 31వ తేదీన 'యాంటీ టొబాకో డే (పొగాకు వ్యతిరేక దినోత్సవం)'ను నిర్వహిస్తోంది. దీన్ని 'ప్రపంచ నో టొబాకో డే' గానూ పిలుస్తారని పొగాకు వాడకం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రమాదాలను మే-31న వివిధ కార్యక్రమాల రూపంలో వివరించడం జరుగుతుందని, వరల్డ్ నో టొబాకో డే నిర్వహించాలని 1987 ఏప్రిల్ 7వ తేదీన తీర్మానాన్ని %ఔనూ% ఆమోదించిందని 1988 మే 31వ తేదీ నుంచి ప్రతి సంవత్సరం 'పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని' నిర్వహిస్తున్నారన్నారు ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ "పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం". యువత పట్ల పొగాకు పరిశ్రమ మార్కెటింగ్ యొక్క లక్ష్యము భయంకరమైన ధోరణి వైపు దృష్టి సారించింది. విస్తృతమైన సోషల్ మీడియా మరియు నిరంతరం వివిద ప్రచార మాద్యమాల ద్వారా, యువకులు పొగాకు ఉత్పత్తుల ఆకర్షణకు గురి చేస్తున్నారు, ఇది వారి ఆరోగ్యానికి మరియు శ్రేయస్సుకు గణనీయమైన ముప్పును కలిగిస్తుంది. చాలా దేశాలలో 13-15 సంవత్సరాల వయస్సు గల





పిల్లలు పొగాకు మరియు నికోటిన్ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారని దేశ సర్వేలు స్థిరంగా చూపిస్తున్నాయి యువతలో ధూమపానం ప్రబలంగా ఉంది మరియు కొన్ని దేశాలలో పెరుగుతోంది. 13 మరియు 15 సంవత్సరాల మధ్య వయస్సు గల 38 మిలియన్ల కంటే ఎక్కువ మంది యువకులు ఏదో ఒక రకమైన పొగాకును ఉపయోగిస్తున్నారు. 2022లో 15 నుండి 24 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారితో జనాదరణ పొందిన ఇటీవలి షోలలో పొగాకుతో కూడిన దృశ్యాలు 110% పెరిగాయి, తరచుగా ధూమపానాన్ని ఆకర్షణీయంగా మరియు కూల్‌గా చిత్రీకరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు సిగరెట్ అండ్ ఆధార్ టుబాకో ప్రొడక్ట్స్ యాక్ట్ 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలనీ, సెక్షన్ 4 ప్రకారము బహిరంగ ప్రదేశాలలో ధూమపానము చేయడం నిషేధం మరియు సెక్షన్ 6 ప్రకారము విద్యా సంస్థ నుండి 100 గజాలలోపు అమ్మకాలను నిషేధించడం మరియు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులకు పొగాకు ఉత్పత్తులను అమ్మడం నిషేధం మరియు చట్టం యొక్క సెక్షన్ 7 చట్టబద్ధమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉత్పత్తులను అమ్మరాదని తెలుపుతూ పోలీస్ శాఖ వారి సమన్వయంతో జిల్లాలో దాడులు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష మాట్లాడుతూ పొగ తాగడం, పొగాకు సంబంధిత పదార్థాలు నమలడం, మద్యపానం అలవాటుకు దూరంగా ఉండాలని, పొగ తాగుతున్న వారికి కూడా దూరంగా ఉండాలని సిగరెట్ల నుంచి వచ్చే పొగ పీల్చకూడదని, ఆయన పేరుకొన్నారు 2003లో %ఔనూ% సదస్సులో జరిగిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం 2005 నుంచి అన్ని దేశాల్లోనూ బహిరంగ ప్రదేశాలు, ప్రయాణాలు, పని ప్రదేశాలలో పొగతాగడాన్ని నిషేధించారు. అలాగే పొగతాగడం వలన కలిగే నష్టాలను సిగరెట్ ప్యాకెట్లపై హెచ్చరిక రూపంలో పెద్దగా బొమ్మలతో ముద్రిస్తున్నారనీ, పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్ను విధించడం ద్వారా వాటి ధరలు పెంచారు. అయినప్పటికీ పొగతాగడాన్ని, పొగాకు నమలడాన్ని చాలా మంది మానుకోకుండా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశార క్యాన్సర్ కేసుల్లో 85 శాతం పొగతాగడం వల్ల వచ్చినవే అని ప్రపంచ ఆరోగ్య సంస్త గణాంకాలు తెలుపుతున్నాయని, పొగ తాగే వారితో పాటు పక్కనుండి ఆ పొగ పీల్చేవారు కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పును ఎదుర్కొంటున్నట్లు మొత్తం లంగ్ క్యాన్సర్ కేసుల్లో 20 నుంచి 25 శాతం దాకా పొగ తాగని వారివే ఉంటున్నట్లు తేలిందని అందుకే ధూమపానం చేసేవారికి దూరంగా ఉండాలని ఆయన తెలిపారు ఇట్టి సమావేశం లో ప్రోగ్రాం అధికారి' డాక్టర్ సుధీర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, , హెల్త్ ఎద్యు కేటర్ లు, మహేందర్ రెడ్డి, , కేవి రాజు, గీత సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ ఆఫీసు సూపరింటెండెంట్ రవికుమార్, ఫహీముద్దీన్, లింగారెడ్డి టి, బీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమశ్వేత, అశోక్, ఎన్‌హెచ్ఎం డిపిఓ రుక్మొద్దీన్, డిడిఎం సౌమిత్, డిఏఓ వసంత రాజకుమార్, సావిత్రీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతుని ఆశీస్సులు అందరి మీద వుండాలి ఉప్పల శ్రీనివాస్ గుప్త

ఎల్బీనగర్

ఎల్బీనగర్ : హనుమంతుని ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ప్రచార కమిటీ రాష్ట్ర కో- కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. రేపు హనుమాన్ జయంతి సందర్భంగా వానరులు ( కోతులకు) భోజనం కోసం శుక్రవారం సాహెబ్ నగర్ లో జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో మెగా బైక్ ర్యాలీ ... సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం నుండి కొహెడ గుట్ట శ్రీ ప్రసనానాంజనేయ స్వామి దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఈ ర్యాలీ ని ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్ట పై వున్న దాదాపు 200 వానరులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం జరిగింది



తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper




## కాలంతో పాటు మనం మారాలి.. ఎమోషనల్‌గా 'మ్యూజిక్ షాప్ మూర్తి' ట్రైలర్

టాలీవుడ్ సీనియర్ నటుడు అజయ్ ఘోష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి' . శివ పాలడుగు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో చాందినీ చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఫ్లై హై సినిమాస్ బ్యానర్‌పై హర్ష గారపాటి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో వరుస ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ నుంచి ట్రైలర్‌ను వదిలారు మేకర్స్. ట్రైలర్ గమనిస్తే.. గుంటూరులో ఒక మ్యూజిక్ షాప్ నడుపుతుంటాడు 50 ఏండ్ల మూర్తి (అజయ్ ఘోష్). అయితే కాలం మారి యువత టెక్నాలజీకి అలవాటు పడడంతో తన మ్యూజిక్ షాప్‌కు జనాలు రావడం మానేస్తారు. ఈ క్రమంలోనే తనకి డీజే ఆపరేటర్ అవ్వాలని కోరిక పుడుతుంది. అయితే ఆ విషయం ఇంట్లో తన భార్యకి చెప్పిన, బయట స్నేహితులకు చెప్పిన ఈ వయసులో డీజే ఏంటి అంటూ ఎగతాళి చేస్తుంటారు. ఈ క్రమంలోనే తన డ్రీమ్ కోసం మూర్తి ఏమి చేశాడు అనేది సినిమా స్టోరీ. చాలా రోజుల తర్వాత ఒక కొత్త కాన్సెప్ట్‌తో అజయ్ ఘోష్ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆమని, అమిత్ శర్మ, భాను చందర్, దయానంద్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తుండగా.. సత్య కిషోర్ బచ్చు, వంశీ ప్రసాద్ రాజా వాసిరెడ్డి, సత్యనారాయణ పాలడుగు సహ నిర్మాతలుగా వ్యవహారిస్తున్నారు.



## సొంతం సినిమా సెకండ్ హీరోయిన్.. ఇప్పుడు సెగలు పుట్టిస్తుందిగా..!

శ్రీను వైట్ల ఒకప్పుడు ఆయన సినిమాలకు ఉండే క్రేజే వేరు. అందమైన ప్రేమకథను తెరకెక్కించి అందులో తనదైన స్థాయిలో కామెడీ నింపి ప్రేక్షకులను మెప్పించారు ఈ టాలెంటెడ్ డైరెక్టర్. ఎన్నో సూపర్ హిట్ సినిమాలు అందించిన శ్రీను వైట్ల ప్రస్తుతం సినిమాలకు చిన్న గ్యాప్ ఇచ్చాడు. ఇప్పుడు గోపీచంద్ తో ఓ సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే శ్రీను వైట్ల దర్శకత్వంలో వచ్చిన సూపర్ హిట్ సినిమాల్లో సొంతం సినిమా ఒకటి. ఆర్యన్ రాజేష్, రోహిత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాకు దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. ఈ సినిమాలో నమిత హీరోయిన్ గా నటించింది . ఈ సినిమాలో సునీల్ కామెడీ సినిమాకే హైలైట్ అని చెప్పాలి. సునీల్, చిత్రం శ్రీను, ఎంఎస్ నారాయణ, ధర్మవరపు సుబ్రమణ్యం మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులకు కడుపుబ్బా నవ్విస్తాయి. అయితే ఈ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించిన హీరోయిన్ గుర్తుందా.? సౌమ్య పాత్రలో సెకండ్ హీరోకి హీరోయిన్ గా నటించింది ఆమె. క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంది ఆ చిన్నది. ఇంతకు ఆమె ఎవరంటే.. ఆమె పేరు నేహా పెండ్సే. చాలా సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించి మెప్పించింది ఆ చిన్నది. సొంతం సినిమాలో రోహిత్ ప్రేయసిగా నటించింది. ఆ సినిమా సమయంలో ఆమె వయసు కేవలం 17 ఏళ్లు మాత్రమేనట. ఆతర్వాత తమిళ్ లో చాలా సినిమాల్లో నటించింది ఈ చిన్నది. అలాగే తెలుగులోనూ అప్పుడప్పుడూ సినిమాలు చేసింది. తెలుగు, తమిళ్ తో పాటు.. మలయాళం, కన్నడ, హిందీ, ఇంగ్లీష్, మరాఠీ చిత్రాల్లో యాక్ట్ చేసింది. ఇక ఈ అమ్మడు పెళ్లి తర్వాత సినిమాలకు దూరం అయ్యింది. 2020లో ఓ వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుంది ఈ చిన్నది. అయితే ఇప్పుడు ఈ అమ్మడు ఎలా ఉంది అని సోషల్ మీడియాలో గాలిస్తున్న కుర్రాళ్ల. సినిమాలకు దూరం అయిన నేహా.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది




## అలా అనే ముందు ఓసారి ఈ వీడియో చూడండి.. నెటిజన్‌కు జాన్వీ కౌంటర్

సెలబ్రిటీలకు ట్రోలింగ్ సర్వసాధారణమైన విషయమని చెప్పాలి. మరీ ముఖ్యంగా సోషల్ మీడియా విస్తృతి పెరిగిన తర్వాత ఈ ట్రోలింగ్ ఎక్కువైపోయింది. సోషల్ మీడియా వేదికగా సెలబ్రిటీలపై ట్రోలింగ్స్ ఎక్కువైపోయితున్నాయి. దీంతో కొన్ని సందర్భాల్లో తమపై జరుగుతోన్న ట్రోలింగ్‌పై నేరుగా హీరో, హీరోయిన్లే స్పందించే పరిస్థితి వచ్చింది. తాజాగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్‌కు ఇలాంటి ఓ అనుభూతి ఎదురైంది. తనను ట్రోల్ చేసిన ఓ నెటిజన్‌పై తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చింది అందాల తార. వివరాల్లోకి వెళితే.. జాన్వీ కపూర్ ఇటీవల 'మిస్టర్ అండర్ మిసెస్ మహి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. క్రికెట్ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో జాన్వీకి మంచి మార్కులే పడ్డాయి. ఈ సినిమా కోసం జాన్వి ప్రత్యేకంగా శిక్షణ సైతం తీసుకున్నారు. అయితే ఇదే సమయంలో క్రికెట్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో తనకు గాయాలు అయినట్లు జాన్వీ సోషల్ మీడియా వేదికగా తెలిపింది ఎఅయితే దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ వ్యంగ్యంగా కామెంట్ చేశాడు. టెన్నిస్ బాల్‌తో క్రికెట్ ఆడితేనే ఇన్ని దెబ్బలు తగిలాయాల.? అంటూ ట్రోల్ చేస్తూ కామెంట్ చేశాడు. దీంతో దీన్ని సీరియస్‌గా తీసుకున్న జాన్వీ కపూర్.. 'ముందు క్రికెట్ బాల్‌తో ఆడితనే గాయాలయ్యాయి. అందుకే టెన్నిస్ బాల్‌తో ఆడాల్సి వచ్చింది. నా భుజాలకు ఉన్న బ్యాండేజీలను చూస్తే మీకు ఆ విషయం అర్థం అవుతుంది. అంటూ ఓ వీడియోను షేర్ చేసింది. దెబ్బలు తగితిన తర్వాత ఆడిన వీడయోనే ఇదంటూ.. ట్రోల్ చేసే ముందు ఓసారి వీడియో మొత్తం చూడండి, అప్పుడు మీరు వేసే జోక్‌లకు నేను కూడా నవ్వుతాను' కౌంటర్ ఇచ్చింది ఇదిలా ఉంటే జాన్వీకపూర్ ప్రస్తుతం సినిమాల్లో వేగాన్ని పెంచింది. ప్రస్తుతం అటు బాలీవుడ్‌తో పాటు ఇటు టాలీవుడ్‌లోనూ వరుసగా సినిమాల్లో నటిస్తూ మెప్పిస్తోందీ బ్యూటీ. జాన్వీ ప్రస్తుతం తెలుగులో ఎన్టీఆర్‌కు జోడిగా 'దేవర' సినిమాతో పాటు రామ్ చరణ్‌కు జంటగా 'ఆర్సీ 16'లో నటిస్తున్న విషయం తెలిసిందే.



## బాలకృష్ణకు ధన్యవాదాలు.. వివాదానికి అంజలి ఫుల్‌స్టాప్..!

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నందమూరి బాలకృష్ణ హాజరైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హీరోయిన్ అంజలి తో స్టేజ్‌పై వ్యవహరించిన తీరు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. అంజలిని బాలకృష్ణ నెట్టేసినప్పటికీ.. రాజోలు సుందరి మాత్రం నవ్వుతూ ఆ సీన్‌ను కవర్ చేసింది. బాలకృష్ణ తీరుపై అభ్యంతరం వ్యక్తమవుతుంటే.. తాజాగా ఓ ట్వీట్ చేసి అందరిని కూల్ చేస్తోంది అంజలి. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఈవెంట్‌ను తన సమక్షంలో ఘనంగా నిర్వహించినందుకు బాలకృష్ణకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. బాలకృష్ణ, నాకు ఒకరి పట్ల ఒకరికి పరస్పర గౌరవం ఉంది. మేము చాలా కాలం నుండి గొప్ప స్నేహాన్ని పంచుకుంటున్నామని తెలియజేస్తున్నా. మళ్లీ ఆయనతో వేదిక పంచుకోవడం అద్భుతంగా ఉందని ట్వీట్ చేసింది. బాలయ్యతో సరదా చిట్‌చాట్ విజువల్స్ వీడియోను అంజలి షేర్ చేసింది. అంజలి తాజా ట్వీట్‌తో ఈ కాంట్రవర్సికి పరోక్షంగా చెక్‌పెట్టిందంటున్నారు నెటిజన్లు, మూవీ లవర్స్ ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య డైరెక్ట్ చేసిన ఈ మూవీ నేడు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేస్తోంది. విశ్వక్‌సేన్ ఈ మూవీలో లంకల రత్నగా కనిపించబోతున్నాడు. ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన సుట్టంలా సూసి పోకలా సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. మరోవైపు బ్యాడ్ సాంగ్‌కు కూడా మంచి స్పందన వస్తోంది.



## త్వరలో పెళ్లిపీటలెక్కనున్న జై భీమ్ నటి..

స్టార్ హీరో సూర్య ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. తమిళ్ లో స్టార్ హీరోగా ఎదిగాడు సూర్య. 2021లో సూర్య నటించిన జై భీమ్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 2డి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ సినిమాను జ్యోతిక, సూర్య నిర్మించారు. ఈ సినిమాకు కె.జ్ఞానవేల్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. సూర్య, రజిషా విజయన్, ప్రకాశ్‌రాజ్, రావు రమేష్, మణికందన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా తమిళంలో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను మెప్పించింది. జై భీమ్ సినిమాను డైరెక్ట్ గా ఓటీటీలో రిలీజ్ చేశారు. గత ఏడాది నవంబర్ 2న ఓటీటీలోకి వచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో జై భీమ్ సినిమా అందుబాటులో ఉంది. యదార్ధ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఇక ఈ సినిమాలో నటించిన హీరోయిన్ గుర్తుందా.? ఆమె పేరు రజిషా విజయన్. 2016లో మలయాళ సినిమా 'అనురాగ కరిక్కిన్ వెల్లం' అనే సినిమా ద్వారా సినీరంగంలోకి అడుగు పెట్టింది. ఆమె నటనకుగాను ఉత్తమ నటిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డును అందుకుంది ఈ చిన్నది. ఈ అమ్మడు తెలుగులోనూ నటించింది మాస్ రాజా రవితేజ హీరోగా నటించిన రామారావు ఆన్ డ్యూటీ సినిమాలో నటించింది. ఇదిలా యూత్ ఇప్పుడు ఈ బ్యూటీ పెళ్లి పీటలెక్కనుంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ టోబిన్ థామస్‌ను వివాహం చేసుకోబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. సినిమాల్లోకి రాకముందు పలు టీవీ షోల్లో కనిపించింది ఈ చిన్నది. రజిషా విజయన్, టోబిన్ థామస్ చాలా కాలంగా ప్రేమలో ఉన్నారని తెలుస్తోంది. ఈ ఇద్దరూ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నట్టు టాక్ వినిపిస్తుంది. ఈ ఇద్దరూ కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. మరి వీరి పెళ్లి పై త్వరలో క్లారిటీ వస్తుందేమో చూడాలి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**